రాగం : తాళం : గానం :
రచన : చిమ్మపూడి శ్రీరామమూర్తి సంగీతం : కె. రామాచారి

# 115. ఒకరాగం

ప ॥ ఒక రాగం పలకాలంటే స్వరములు కలవాలి
అనురాగం చిలకాలంటే మనసులు కలవాలి..
స్వరములు కలసిన రాగంలో ఎన్నో రసధునులు
మనసులు కలసిన ప్రణయంలో ఎన్నో మధురిమలు ॥ ఒకరాగం ॥

చ ॥1 ఒక నర్తన చూడాలంటే పదములు కలవాలి
సంకీర్తన పాడాలంటే శృతిలయులుండాలి
పదములు కలసిన నర్తనలో ఎన్నో అందాలు
శృతిలయల సమవర్తనలో ఎన్నో ఆనందాలు ॥ ఒకరాగం ॥

చ ॥2 ఒక గీతం రాయాలంటే భావం కదలాలి
ఒక నాదం రావాలంటే జీవం నిలవాలి
భావ గర్భగీతంలో ఎన్నో కల్పనలు
జీవ జన్యనాదంలో ఎన్నో అర్చనలు ॥ ఒకరాగం ॥